# FORMATIVE ASSESSMENT - I (T.S) 10A

## • CCE MODEL •

**సిలబస్**
1. దానశీలము
2. ఎవరి భాష వాళ్ళకు వినసొంపు
3. వీర తెలంగాణ
బాలకాండం (ఉపవాచకం)

**తెలుగు** **తరగతి - 10**

సమయం : 45 నిమిషాలు | మార్కులు : 20

| | పుస్తక సమీక్ష | ప్రాజెక్టు పని | నోటు పుస్తకం నిర్వహణా విధానం | రాతపరీక్ష | మొత్తం |
|---|---|---|---|---|---|
| కేటాయించిన మార్కులు | 10 | 10 | 10 | 20 | 50 |
| వచ్చిన మార్కులు | | | | | |

**I. అవగాహన - ప్రతిస్పందన :**

క్రింది పేరాను చదివి దిగువనిచ్చిన ప్రశ్నలకు జవాబులను రాయండి. **4 X 1 = 4 మా**

రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు శుక్లపక్ష చంద్రునిలా పెరుగుతున్నారు. వేదశాస్త్రాలనభ్యసించారు. ధనుర్విద్యలో నైపుణ్యం సంపాదించారు. విజ్ఞానఖనులయ్యారు. సద్గుణాలకు ఆటపట్టైనారు. ఉత్తమ విద్యార్థులకుండవలసిన లక్షణాలివి. రాముడు ఎప్పుడూ తల్లిదండ్రుల సేవలో నిమగ్నమయ్యేవాడు. చిన్ననాటి నుంచీ అన్న సేవే మిన్నగా భావించేవాడు లక్ష్మణుడు. ఇతడు రాముడికి బహిఃప్రాణం. భరతశత్రుఘ్నులు అన్యోన్య ప్రేమాభిమానాలు కలవారు.

కాల చక్రం తిరుగుతున్నది. ఒకనాడు దశరథుడు తన మంత్రులు, పురోహితులు మొదలైనవారితో సమావేశమయ్యాడు. తన కుమారుల వివాహ ప్రస్తావన చేస్తున్నాడు. సరిగ్గా అదే సమయంలో అక్కడ అడుగుపెట్టాడు మహాతేజశ్శాలియైన విశ్వామిత్ర మహర్షి. సృష్టికి ప్రతిసృష్టి చేయగల సమర్థుడతడు. దశరథుడు ఎదురేగి సాదరంగా స్వాగతించాడు. అతిథిదేవోభవ - అతిథి మనకు దేవుడితో సమానం. ఇది తెలిసిన దశరథుడు విశ్వామిత్రునకు సముచితరీతిన మర్యాదలు గావించాడు. వినయపూర్వకంగా చేతులు జోడించి విశ్వామిత్రుని రాకకు కారణాన్ని అడిగాడు. తనపై కార్యభారం పెడితే నెరవేరుస్తానన్నాడు. దశరథుని వినయానికి మురిసిపోయాడు విశ్వామిత్రుడు. 'వశిష్ఠుని ఉపదేశాలను పొందినవాడివి. నీవు ఇలాగే ప్రవర్తిస్తావని మెచ్చుకొన్నాడు.

ప్రశ్నలు :

1. రామలక్ష్మణభరతశత్రుఘ్నులు ఉత్తమ విద్యార్థులు. ఎందువల్ల ?
2. విశ్వామిత్రుడి గొప్పదనం ఏమిటి ?
3. పై గద్య భాగంలోని అతిథి ఎవరు ?
4. గొప్పవారి ఉపదేశాలు పొందినవారు ఎలా ప్రవర్తిస్తారు ?

5. క్రింది పద్యం పాదభంగం లేకుండా రాయండి. **1 X 4 = 4 మా**

నీ యొడిలోన పెంచితివి నిండుగ ..........................................
..........................................................................................
..........................................................................................
................................................. జగి మెండు మాతరో!



SRPUBLICATIONS